# ఉద్యోగాలు భర్తీ చేయాలి









ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని పార్లమెంట్ ముట్టడికి బయలుదేరిన ఐ వై సి నాయకులు, కార్యకర్తలు

**ఢిల్లీ బ్యూరో , మార్చి 25 (డైలీ రిపోర్ట్):**

కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ మంగళవారం నాడు ఢిల్లీ లో తెలంగాణ స్టేట్ యూత్ కాంగ్రెస్ , నేషనల్ ప్రెసిడెంట్ ఉదయభాను ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జాకిడి శివ చరణ్ రెడ్డి వారి ఆధ్వర్యం లో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి , అరవింద సోషల్ మీడియా శ్రీహరి గారు పార్లమెంట్ ముట్టడి ఢిల్లీలో జరిగిన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వాలు మరియు రాజకీయ పార్టీలు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ, నిరుద్యోగుల డిమాండ్లను పూర్తిగా తీర్చడానికి మరిన్ని చర్యలు అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ అరవింద్, సోషల్ మీడియా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుమల రేవంత్ రెడ్డిని కలిసిన ఐ వై సి నాయకులు శ్రీకాంత్ రెడ్డి (యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి)